శుక్రవారం
27 మార్చి 2026
సంపుటి: 02 సంచిక:364
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by:Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com

స్థాపితం : 2008

# ప్రజాస్వామ్యం

తెలుగు దినపత్రిక

PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

RNI No. APTEL/2008/24928Postal Registration No.: VZM/22/2020-2022 Period of Renewal




## మృత్యు శకటం...!

**మంటల్లో చిక్కుకున్న మరో ప్రైవేటు బస్సు**
**14 మంది ప్రయాణికులు సజీవ దహనం**
**టిప్పర్‌ను ఢీకొట్టడంతో ప్రమాదం**



మార్కాపురం,: కేంద్ర మైన మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద గల పలకల గనుల ప్రాంతంలో గురువారం ఉదయం ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మల్ నుండి పామూరుకు బయలుదేరిన హరికృష్ణ ట్రావెల్ బస్సు ఎదురుగా వస్తున్న టిప్పర్ ను ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో 14 మంది సజీవ దహనం కాగా... మరో 15 మంది తీవ్రంగా కాలిన గాయా లతో బయటపడ్డారు. వారిలోనూ కొందరు పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. మృతి చెందిన వారిలో పొదిలి, కనిగిరి, పామూరు

వివరాలు2లో..

## నేడు రాష్ట్రాల
# సీఎంలతో ప్రధాని భేటీ

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం**
**పశ్చిమాసియా యుద్ధం, స్ఫూర్తితో సంక్షోభంపై చర్చ**
**కేంద్రంతో కలిసి టీమ్ ఇండియా పనిచేయాలని ఇటీవల పిలుపు నిచ్చిన మోదీ**



న్యూఢిల్లీ, మార్చి 26: గత కొద్ది రోజులుగా పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితులు, ఇజ్రాయెల్, అమెరికా ఇరాన్‌ల మధ్య యుద్ధం కారణంగా స్ఫూర్తి తో సంక్షోభం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమైంది. ఇటీవల పార్లమెంటు ఉభయ సభల్లో ప్రసంగించిన ప్రధా ని నరేంద్ర మోదీ యుద్ధం ప్రపంచ వ్యాప్తం గా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలున్నాయని, ఇది మనకు పరీక్షా సమయేమనని పేర్కొన్నారు.సంక్షో భం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని మోదీ పిలుపు నిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధం గా ఉండాలన్నారు.ఈ క్రమంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించనున్నారు. సాయంత్రం 6.30 గంటలకు దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర ప్రాలిత ప్రాంతాల సీఎంలతో చర్చించనున్నారఈ నేపథ్యంలోనే అన్ని రాష్ట్రాల సీఎంలతో మోదీ సమావేశం కావడం పాధాన్యత సంతరించుకుంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ సమావేశం జరగనుంది. యుద్ధానికి అమెరికా తాత్కాలిక విరామం ప్రకటిం చినప్పటికీ, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య సంఘర్షణ కొనసాగుతోంది. సంక్లిష్ట పరిస్థితులు సుదీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉంది.పశ్చిమాసియా యుద్ధం ప్రపంచంతోపాటు భార త్‌ను కూడా తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న సంగతి తెలిసిందే.దేశంలో చమురు కొరత సహా అనేక సమస్యలు మొదలయ్యాయిఈ నేపథ్యంలో యుద్ధం కారణంగా దేశంలో నెలకొన్న పరిస్థితులపై మోదీ చర్చిస్తారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండటం, తగిన ప్రణాళికలు రూ పొందించడం, సరఫరా మార్గాలు, చమురు భద్రత, విదేశాల్లో ఉన్న భారతీయుల రక్షణ వంటి అంశాలపై ప్రధానంగా చర్చిస్తారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడం, అం తర్జాతీయ పరిణామాల

వివరాలు2లో..

## అమరావతికి చట్టబద్ధత..
# క్యాబినెట్ కీలక తీర్మానం

**అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానం-ఎల్లుండి 4 గంటలు అసెంబ్లీలో చర్చ**



**అమరావతి,:,**రాష్ట్ర రాజధాని అమరా వతికి చట్టబద్ధత కల్పించే దిశగా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి క్యాబినెట్ బ్రీఫింగ్‌లో ఈ విషయాలను వెల్లడించారు.శాశ్వత రాజధానిగా అమరావఏపీ పునర్విభజన చట్టం--2014లోని సెక్షన్-5ను సవరించి, సీఆర్డీఏ పరిధిలోని అమరావతిని రాష్ట్ర రాజధానిగా చేర్చాలని మంత్రివర్గం తీర్మానించింది. భవిష్యత్తులో ఎవరూ రాజకీయ కారణాలతో రాజధానిని మార్చకుండా ఉండేందుకు అసెంబ్లీలో కూడా ప్రత్యేక తీర్మానం చేయాలని నిర్ణయించింది. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని దెబ్బతీసిందని విమర్శించిన

వివరాలు2లో..

## ఏఐ' తీర్పుల ప్రస్తావన.. సుప్రీం కోర్టు ఆందోళన



దిల్లీ,:కృత్రిమ మేధ ద్వారా సృష్టించిన తీర్పులను.. కక్షిదారులు, న్యాయవాదులు ఉటంకిస్తున్న తీరుపై సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా న్యాయస్థానాల్లో ఈ సమస్య అంతకంతకూ పెరుగుతోందని జస్టిస్ రాజేశ్ బిందాల్, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం తెలిపింది.అసలేం జరిగింది..?ఓ కంపెనీ డైరెక్టర్‌కు సంబంధించిన కేసును గతంలో బాంబే హైకోర్టు విచారించింది. ఇందులో భాగంగా ఆ డైరెక్టర్ దాఖలు చేసిన రాతపూర్వక అంశాలను పరిశీలించి.. చాట్‌జీపీటీ , లేదా అటువంటి ఏఐ టూల్స్‌ను ఉపయోగించి

వివరాలు2లో..

## చర్చలు అంటూనే దాడులు



టెహ్రాన్ : ఇరాన్ నేతల్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయిల్ సైన్యం దాడులు జరుపుతూనే ఉంది. తాజా బందర్ అబ్బాస్‌లో జరిగిన దాడిలో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) నేవీ కమాండర్ అలీరెజా తంగ్సిరి మృతి చెందినట్లు ఇజ్రాయిల్ మీడియా

వివరాలు2లో..

# 120 జిల్లాల్లో ప్రభుత్వ డ్రైవింగ్ స్కూళ్లు..

**కోటి ఉద్యోగాల కల్పన: గడ్కరీ**



**ఢిల్లీ :**దేశంలో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన 120 జిల్లాల్లో డ్రైవింగ్ స్కూళ్లను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. పరిశ్రమ వర్గాలతో కలిసి వీటిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వీటి ద్వారా రాబోయే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. బాలీవుడ్ నటుడు ఆమిర్‌ఖాన్ నిర్వహించిన 'సడక్ సురక్షా అభియాన్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారదేశంలో 22 లక్షల మంది డ్రైవర్ల కొరత ఉందని గడ్కరీ అన్నారు. దీన్ని అధిగమించేందుకు ఇప్పటికే 200 డ్రైవింగ్ స్కూళ్లు తెరిచినట్లు చెప్పారు. రాబోయే ఐదేళ్లలో కోటి మంది యువతకు ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా కొత్తగా డ్రైవింగ్ స్కూళ్లు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రపంచంలో అత్యధికంగా భారత్‌లోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. ఏటా 5 లక్షల ప్రమాదాలు జరుగుతున్నాయని, అందులో 1.8 లక్షల మంది ప్రాణాలు

వివరాలు2లో..

## బీఆర్ఎస్ హయాంలో
# సీఎం రిలీఫ్ ఫండ్ దుర్వినియోగం..

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో అవినీతి**
**టీచింగ్ కాలేజీల నిర్వహణ.. గ్రూప్ అధికారులకు**
**రాజీవ్ ఆరోగ్య శ్రీ బకాయిలు**
**గత ప్రభుత్వాని ఆరోగ్య శ్రీపై విపక్షాల ఆరోపణలు సరికాదు**



**,హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్నాయి. . ఆరోగ్య శ్రీపై విపక్షాల ఆరోపణలు సరికాదని ఆగ్రహం వ్యక్తం చేసిన సీఎం రేవంత్ రెడ్డి గత ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ. 600 కోట్లు బకాయిలు పెట్టిందని తెలిపారు. ఇప్పటివరకు రూ. 2408,51 కోట్లును ప్రజా ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. ఎప్పటికప్పుడు బకాయిలు చెల్లిస్తూనే ఉన్నామన్నారు. పేదలకు అన్యాయం జరుగుతోందంటూ అపోహలు కల్పిస్తున్నారని మండిపడ్డారు.ప్రభుత్వ ఆస్పత్రులకు రూ. 927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ. 1,480 కోట్లు చెల్లించామని పేర్కొన్నారు. గతంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో అవినీతిజరిగిందని సీఎం ఆరోపించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా

వివరాలు2లో..

# ట్రాన్స్‌జెండర్ల బిల్లుకు రాజ్యసభ ఆమోదం

**ట్రాన్స్‌జెండర్ల బిల్లుకు రాజ్యసభ ఆమోదం ఇది పరిమితులు విధించే చర్య : జాన్ బ్రిట్టాస్- ఎన్‌సిటిపికి ఇద్దరు సభ్యుల రాజీనామా**



న్యూఢిల్లీ : ప్రతిపక్షాల నిరసనల మధ్యనే ట్రాన్స్‌జెండర్ల (హక్కుల పరిరక్షణ) సవరణ బిల్లును రాజ్యసభ బుధవారం ఆమోదించింది. లోక్‌సభ మంగళవారం ఈ బిల్లుకు ఆమోద ముద్ర వేసింది. ఈ బిల్లులోని నిబంధనలు థర్డ్ జెండర్ వ్యక్తుల గౌరవానికి భంగం కలిగించే రీతిలో వున్నాయంటూ ప్రతిపక్షాలు నిరసించాయి. ఈ బిల్లును తదుపరి పరిశీలన నిమిత్తం సెలక్ట్ కమిటీకి పంపాలని డిమాండ్ చేశాయి. కాగా ప్రతిపక్షాలు చేసిన విమర్శలను, వ్యాఖ్యలను కేంద్రం తిప్పికొట్టింది. ట్రాన్స్‌జెండర్ల హక్కుల పరిరక్షణకే ప్రభుత్వం కట్టుబడి వుందని కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ సభలో చెప్పారు. సుప్రీం కమిటీ అభ్యర్ధన ఎందుకు పరిశీలించలేదు : సిపిఎం ఈ కొత్త చట్టం పరిమితులు విధించే బహిష్కరణ చర్య అని

వివరాలు2లో..

**పెరుగుతున్న ఎండల తీవ్రత..**
## వడగాలుల హెచ్చరికలు



2 లో

# మృత్యు శకటం...!

మొదటి పేజీ తరువాయి

ప్రాంతాలకు చెందినవారు ఉండవచ్చని తెలిసింది. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే అగ్నిమాపక, పోలీసు శాఖలతో పాటు అధికార యంత్రాంగం సంఘటనా స్థలానికి చేరుకుంది. అగ్నిమాపక వాహనాలతో బస్సుతోపాటు దగ్ధమవుతున్న టిప్పర్ మంటలను అదుపులోకి తెచ్చారు. కాలి ముద్దైన మృతదేహాలను వెలికి తీశారు. క్షతగాత్రులను మార్కాపురం లోని ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. మరికొందరిని పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతదేహాలను మార్కాపురంలోని ప్రభుత్వ వైద్యశాల మార్చురీ లోకి చేర్చారు. మంత్రులు గొట్టిపాటి, డోలా ప్రమాద ఘటనపై అధికారుల ద్వారా ఆరా తీశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, వైసీపీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు, జంకె వెంకటరెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి డి సోమయ్య తదితరులు సంఘటన స్థలానికి చేరి పరిస్థితిని అంచనా వేశారు.

### రోడ్డు ప్రమాదంపై సిఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

మార్కాపురం జిల్లా, రాయవరం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిప్పర్-ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు సజీవ దహనం కావడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి అధికారులతో మాట్లాడారు. గాయపడిన వారికి అందుతున్న వైద్య సాయంపై ముఖ్యమంత్రి సమాచారం తెలుసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్ నుంచి నెల్లూరుకు హరికృష్ణ ట్రావెల్స్ కు చెందిన ఈ బస్సు వెళుతున్నట్లు అధికారులు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన మరో 20 మందిని తక్షణమే వివిధ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నామని జిల్లా పోలీసు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మృతుల సంఖ్యపెరిగే అవకాశం ఉందన్న సమాచారంపై ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర విచారణ జరిపి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

బస్సు ప్రమాదంపై సిపిఐ(యం) తీవ్ర దిగ్భ్రాంతి

జగిత్యాల నుండి కనిగిరి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ప్రమాదానికి గుర్రై పది మంది సజీవ దహనం కావడం పట్ల సీపీఐ (యం) రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు ప్రగాఢ సంతాపం ప్రకటించారు. బాధితులకు తక్షణ సహాయం అందించాలని మార్కాపురం జిల్లా కమిటీకి సూచిం చారు. ప్రభుత్వం వెంటనే క్షతగాత్రులకు వైద్య సహాయం అందించి ఆదుకోవాలని శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో పదే పదే జరుగుతున్న బస్సు ప్రమాదాల పట్ల ప్రభుత్వం నివారణ చర్యలు తీసుకోవడంలో వైఫల్యం వల్లనే ప్రమాదాలు పెరిగి ప్రాణ హాని జరుగుతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాద కారణాలపై విచారణ జరపాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

### భార్యను రక్షించి సజీవదహనం అయిన భర్త

కొనకనమిట్ల మండలం పెదారికట్ల గ్రామానికి చెందిన అంబటి అనిల్ అనే యువకుడు తన భార్య, ఆరునెల చిన్నారి కుమారుడితో ప్రయాణిస్తూ ప్రమాదం జరిగిన వెంటనే స్పందించిన ఆయన భార్యను బయటకు తోసివేసి చిన్నపిల్లడితో సజీవదహనమయ్యారు.

### కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

మార్కాపురం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంపై మార్కాపురం ఆర్డిఓ ఆఫీసులో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు ఒంగోలు కలెక్టరేట్ లో 1077 నెంబర్ తో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఏదైనా పూర్తి సమాచారం తెలిపేందుకు పై నెంబర్లను సంప్రదించగలరు. 79895372859703578434' మార్కాపురం సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారి వివరాలు : కంచుపాటీ అయ్యన్న (18), పామూరు మండలంచంబేటి మనోజ్ కుమార్ (18), నెల్లూరు జిల్లాచంబేటి సుజాత(45),చంబేటి మేఘన (19),వెలుగోట్టి గురవయ్య (60), కొనకల మెట్ల మండలంకుమ్మర కొండ అబ్ర హం(42), వెలిగండ్ల మండలరామచంద్రపు ప్రవీణ్ (21), వెలిగండ్ల మండలంపుట్లూరి మహేంద్ర రెడ్డి (17అంబటి సౌజన్య (22) కొనకల మెట్ల గ్రామతలపాల నరేంద్ర(25) వింజమూర ఎకోసనపోగు ప్రకాష్ (17) ఉదయగితరపల చందన (21) వింజమూరు, తలపల చందు(6), ఉప్పు మనోహర్(20) కనిగిరి, బండారు రోహన్ (10)వివి పాలెం, అద్దంకి మనోహర్ (23) పామూరు, డబ్బు కొట్టు కిరణ్ (21) ఉదయగిరి, పందెం యువరాజు(23) కనిగిరి, కోల బాలరాజు(47) ఎంహెచ్ పాడు మైలారి చిట్టిబాబు వివి పాలెం, డబ్బు కొట్టు శ్రీహరి (22) కనిగిరి..దిగ్భ్రాంతి: గొట్టిపాటి రవి కుమార్, విద్యుత్ శాఖ మంత్రిమార్కాపురం ప్రమాద ఘటనపై మంత్రి గొట్టిపాటి రవి కుమార్ దిగ్భ్రాంతి చెందినట్లు పేర్కొన్నారు. ప్రమాద ఘటనపై అధికారులు, స్థానిక ఎమ్మెల్యేతో మంత్రి గొట్టిపాటి మాట్లాడినట్లు తెలిపారు. ప్రమాద వివరాలను మంత్రికి అధికారులు వివరించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బస్సులో ప్రయాణికులు సజీవ దహనం కావడంపై మంత్రి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి వ్యక్తం చేశారు. ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు.

# చర్చలు అంటూనే దాడులు

మొదటి పేజీ తరువాయి

గురువారం నివేదించింది. అయితే ఈ దాడిపై ఇరాన్ గానీ, ఇజ్రాయిల్ సైన్యం గానీ ఇప్పటివరకు స్పందించలేదు. ఈయన మృతిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే హర్మూజ్ జలసంధి మూసివేతకు తంగ్సిరియే బాధ్యుడని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయిల్ నివేదిక తెలిపింది. కొన్నిరోజుల క్రితం అమెరికా ఇరాన్ ఉత్తర ప్రాంతంలోని మౌలిక సదుపాయాలు, పౌర సౌకర్యాలపై ఇంతకముందు జరిపిన వైమానిక దాడులకు ప్రతీకారంగా, ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జిసి) గురువారం ఆ ప్రాంతంలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలపై కొత్తగా సైనిక చర్యలు చేపట్టింది.

# అమరావతికి చట్టబద్ధత.. క్యాబినెట్ కీలక తీర్మానం

అమరావతి బ్యూరో : రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కోసం అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు వీలుగా ఎపి పునర్‌వ్యవస్థీకరణ చట్టం-2014లోని సెక్షన్-5ను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం చేయాలని నిర్ణయించారు. దీనికోసమే శనివారం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించనున్నారు. కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వివరించిన రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖమంత్రి కొలుసు పార్థసారధి విభజన చట్టం సెక్షన్-5లోని సబ్ సెక్షన్-(2)లో అమరావతి వద్ద అనే పదాన్ని చేర్చాలని, సెక్షన్-5 వివరణకు అమరావతి అనగా ఎపి రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఎపి సిఆర్‌డిఎ)చట్టం-2014 కింద నోటిఫై చేసిన రాజధాని నగర ప్రాంతాలు కలిసి ఉంటాయి' అనే పదాలను చేర్చాలని నిర్ణయించినట్లు చెప్పారు. పో లవరం ప్రాజెక్టు కారణంగా నిర్వాసితులైన కుటుంబాలకు భూమి, కాలనీల రూపంలో పునరావాసం కల్పించేందుకు రంపచోడవరం డివిజన్, పోలవరం జిల్లాలోని గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో గుర్తించిన భూములకు భూసేకరణ చట్టం-2013లోని సెక్షన్లు 26 నుంచి 30, ఫస్ట్ షెడ్యూల్ ప్రకారం ఎకరాకు రు.12.50 లక్షలు చెల్లించనున్నట్లు చెప్పారు. దీనికోసం 4520.52 ఎకరాల సేకరించాల్సి ఉంటుందని, మొత్తం రూ.565.06కోట్లు అవసరమవుతాయని అంచనా వేశామని తెలిపారు. రాష్ట్రంలో ప్రైవేట్ కోచింగ్ సంస్థల నియంత్రణ, రిజిస్ట్రేషన్, పర్యవేక్షణ కోసం 'ది ఆంధ్రప్రదేశ్ కోచింగ్ ఇన్‌స్టిట్యూషన్స్(రెగ్యులేషన్ అండ్ కంట్రోల్) రూల్స్-2026 ముసాయిదా నోటిఫికేషన్ జారీ చేసేందుకు ఆమోదం తెలిపామన్నారు. ఈ నిబంధనల ప్రకారం అన్ని కోచింగ్ సెంటర్లు రిజిస్ట్రేషన్ తప్పనసరి చేసుకోవాలని వెల్లడించారు. దీపం-2 పథకం కింద ఎల్‌పిజి కనెక్షన్ లబ్ధిదారులకు అందుతున్న విధంగానే ఇక నుంచి పిఎన్‌జి కనెక్షన్ వినియోగదారులకు కూడా సమానమైన సబ్సిడీని వర్తింపచేస్తామన్నారు. హైకోర్టు ప్రతిపాదించిన విధంగా 96 కొత్త కోర్టులు ఏర్పాటు చేయడానికి, అవసరమైన 1730 పోస్టులు సృష్టించడానికి ఆమోదం తెలిపినట్లు మంత్రి చెప్పారు. పోలవరం లిఫ్ట్ స్కీం పనిని కొనసాగించేందుకు మేఘాకు అనుమతి ఇచ్చామన్నారు. కడప జిల్లాలో 2400 మెగావాట్ల సామర్థ్యంతో నిర్మించనున్న కొప్పొలు పంప్డ్‌హైడ్రో స్టోరేజ్ పవర్ ప్రాజెక్టు కోసం అమరావతి రాజధానిలో విద్యుత్ పనులకు వసూలు చేస్తున్న 15శాతం చార్జీలను 2.5శాతానికి తగ్గించేందుకు ఆమోదం తెలిపామని చెప్పారు. సుజ్లాన్ ఎనర్జీ, ఆక్సిస్ ఎనర్జీ ప్రాజెక్టుల పూర్తిచేసే గడువును మరో రెండేళ్లు పెంచామని తెలిపారు.

భూ కేటాయింపులు

ఇకోరన్ ఎనర్జీ కంపెనీకి నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం గుతుపల్లి, ఆర్ఎస్ రంగాపురం, కోతపల్లె, ఎం పెండేకల్, ఆర్ రంగాపురం, గుతుపల్లి, కోలుముళ్లపల్లి తదితర గ్రామాల్లో 61.74 ఎకరాల ప్రభుత్వ భూమి లీజు పద్ధతిలో 30 ఏళ్ళ కేటాయింపఅల్ట్రా మెగా సోలార్ పార్కుల కోసం కడప జిల్లా పొన్నంపల్లి గ్రామంలో 466.54 సెంట్ల ప్రభుత్వ భూమి కర్నూలు జిల్లా సకునాల గ్రామంలో 737.66 సెంట్ల ప్రభుత్వ భూమిని ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు లీజు పద్ధతిలో అప్పగింత నంద్యాల జిల్లా అర్బన్ మండలం నూనేపల్లెలో 2ఎకరాల ప్రభుత్వ భూమిని టిడిపి కార్యాలయం నిర్మాణానికి లీజు పద్ధతిలో ఎకరానికి రూ.1000ల చొప్పున 33 ఏళ్లు కేటాయింప 60మీ. ఎత్తుకు ఎస్ఆర్ఎం వర్శిటీ భవనాల గుంటూరు జిల్లా నీరుకొండలో ఎస్ఆర్ఎం ప్రైవేట్ యూనివర్సిటీకి అకడమిక్ భవనాల నిర్మాణం కోసం 60 మీటర్ల ఎత్తు వరకు నిర్మించేలా మంత్రిమండలి అనుమతి ఇచ్చింది. నిబంధనల ప్రకారం విద్యాసంస్థల భవనాలు 30 మీటర్ల ఎత్తు వరకే ఉండాలని , అయితే వర్సిటీలో ఆధునిక, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, విద్యార్థుల రద్దీకి తగ్గట్లు భవనాలు నిర్మించేందుకు ఈ ఎత్తు సడలింపు అవసరమని ప్రభుత్వం భావించినట్లు చెప్పారు.

# పెరుగుతున్న ఎండల తీవ్రత.. వడగాలుల హెచ్చరికలు

విశాఖపట్నం: రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతోంది. ఏప్రిల్ రాకముందే వడగాలులు వీచే అవకాశముందని విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా వేస్తోంది. గురువారం కృష్ణా జిల్లా పెనమలూరులో వడగాలులు వీచినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. శుక్రవారం రాష్ట్రంలోని 9 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 32 మండలాల్లో వడగాలులు వీయొచ్చన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాలు, పోలవరం జిల్లా చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం, కాకినాడ జిల్లా జగ్గంపేట, తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ, ఎన్టీఆర్ జిల్లా జి.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో తీవ్ర వడగాలులు ప్రభావం చూపే అవకాశముందని పేర్కొన్నారుఎన్టీఆర్ జిల్లాలో 7, విజయనగరంలో 4, ఏలూరులో 4, పార్వతీపురం మన్యంలో 3, పోలవరంలో 3, తూర్పుగోదావరిలో 2, కృష్ణాలో 2, కాకినాడ, గుంటూరు జిల్లాల్లో ఒక్కొక్క మండలాల్లో వడగాలులు వీయొచ్చన్నారు. తూర్పుగోదావరి, ఏలూరు, గుంటూరు, కాకినాడ, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, పార్వతీపురం మన్యం, పోలవరం, విజయనగరం జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుంచి 42 డిగ్రీల మధ్యలో నమోదవుతాయని అంచనా వేస్తున్నారు.

శనివారం 90 మండలాల్లో వడగాలులు వీచే అవకాశముందన్నారు. ఈ నేపథ్యంలో వడదెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, తువ్వాలు, కాటన్ దుస్తులు వినియోగించాలని సూచించారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని, అప్రమత్తంగా ఉండాలన్నారు.కొన్ని జిల్లాలకు వర్ష సూచన

రాబోయే నాలుగు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠంగా గంటకు 50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు వీయొచ్చని తెలిపింది. శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, బాపట్ల, గుంటూరు, కృష్ణా, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. గురువారం శ్రీకాకుళం, విజయనగరం, ప్రకాశం, పార్వతీపురం మన్యం తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిశాయి.

# గిరిజనులకు రాజ్యాంగ ఫలాలు అందిద్దాం

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 26: గిరిజనులు అందాల్సిన రాజ్యాంగ ఫలాలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డా. ఎన్ ప్రభాకర రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజన సమస్యలు, వారి సంక్షేమ పథకాల అమలుపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. గత రెండు రోజులుగా జిల్లాలో పర్యటిస్తున్న చైర్మన్ గిరిజనుల నుంచి నేరుగా వినతులు స్వీకరించడం జరిగిందని అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను పరిష్కరించేందుకే కమిషన్ ఉందని గుర్తుచేశారు. అందులో భాగంగా గిరిజనుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సాధ్యమైనంత వరకు పరిష్కారం అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. జిల్లాస్థాయిలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనతో చేసిన ముస్తాబు కార్యక్రమం రాష్ట్రస్థాయిలో అమలుకావడం గర్వకారణమన్నారు. ఆ కార్యక్రమాన్ని తాను కూడా స్వయంగా పరిశీలించడం జరిగిందని, అద్భుతమైన కార్యక్రమమని కొనియాడారు. అలాగే మన్యం డాన్స్, ఆనందలహరి ద్వారా విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు నూతన ఉత్తేజం, ఉత్సాహంతో చదువుకుంటారని అన్నారు. జిల్లా కలెక్టర్ నేతృత్వంలో గిరిజనుల సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత : జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డిజిల్లాలో గిరిజన సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని, ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పర్యటిస్తున్న రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఎదుట వచ్చిన ప్రతి ఫిర్యాదును యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. గతంలో ఎస్సీ కమిషన్ పర్యటన సందర్భంగా నెలరోజుల వ్యవధిలోనే శతశాతం ఫిర్యాదులను పరిష్కరించి జిల్లా రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందని కలెక్టర్ గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో ఈసారి కూడా గ్రీవెన్స్ పరిష్కార వేగం, నాణ్యతలో జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలని సూచించారు. ముఖ్యంగా చట్టపరమైన చిక్కులు లేని సమస్యలను తక్షణమే పరిష్కరించి, పారదర్శక సేవలు అందించాలని స్పష్టం చేశారు. పునర్విభజనలో భాగంగా ఏర్పడిన బ్యాక్‌లాగ్ పోస్టులన్నింటిని భర్తీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఇటీవల కలెక్టర్ల సదస్సులో రాష్ట్ర ముఖ్యమంత్రిని వ్యక్తిగతంగా కలిసి జిల్లా సమస్యలను వివరించడం




జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మన్యం జిల్లాను పర్యాటక రంగంలో ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు.రాష్ట్రంలోనే అత్యధిక జలపాతాలు కలిగిన జిల్లాగా, స్థానిక గిరిజన కమ్యూనిటీ భాగస్వామ్యంతో పర్యాటక అభివృద్ధికి మన జిల్లా ఒక నమూనాగా నిలుస్తోందన్నారు. గ్రామ ముస్తాబు కార్యక్రమం ద్వారా గిరిజన పల్లెల్లో పారిశుద్ధ్యం మెరుగుపడిందని కలెక్టర్ ఆనందం వ్యక్తం చేశారు. ఒకప్పుడు మలేరియాకు నిలయంగా ఉన్న ఈ ప్రాంతం, నేడు గిరిజనుల చైతన్యం వల్ల అనేక గ్రామాలు మలేరియా రహితంగా మారటం, జిల్లా సాధించిన గొప్ప విజయమని కొనియాడారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం మరియు ఉన్నతాధికారుల సహకారం నిరంతరం కొనసాగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్.వి.మాధవ్ రెడ్డి మాట్లాడుతూ ఎస్టీలపై దాడులకు సంబంధించి గతేడాది 4 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది రెండు కేసులు నమోదు అయినట్లు తెలిపారు. ఎస్టీలపై జరిగే దాడుల విషయంలో పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీని చైర్మన్ ఆదేశించారు. ఆదివాసీ సంఘం నేతలు మాట్లాడుతూ.. గిరిజనులకు రాజ్యాంగపరమైన హక్కులు దక్కేలా చూడాలని, బోగస్ సర్టిఫికేట్లపై లోతైన విచారణ జరపాలని కోరారు. ఆదివాసీ గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలకు సంబంధించి అటవీశాఖ అభ్యంతరం లేకుండా చూడాలని, ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయాలని అన్నారు. విద్యార్థుల మృతుల కుటుంబాలకు నష్టపరిహారాన్ని చెల్లించే దిశగా చర్యలు తీసుకోవాలని కమిషన్ దృష్టికి తీసుకువచ్చారుఅంతకుముందు జిల్లాలో గిరిజనుల కోసం అమలుచేస్తున్న పథకాలు, సంక్షేమం - అభివృద్ధి కోసం తీసుకున్న చర్యలపై జాయింట్ కలెక్టర్, ఇంచార్జ్ ఐటీడీఏ పిఓ సి.యస్వంత్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చైర్మన్ కు వివరించారుఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు, జాయింట్ కలెక్టర్ సి.యస్వంత్ కుమార్ రెడ్డి, ఎస్టీ కమిషన్ సభ్యులు జి.సునీతా, కె.మల్లేశ్వరరావు, జిల్లా రెవెన్యూ అధికారి కె హేమలత, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## 120 జిల్లాల్లో ప్రభుత్వ డ్రైవింగ్ స్కూళ్లు.. కోటి ఉద్యోగాల కల్పన: గడ్కరీ

మొదటి పేజీ తరువాయి

కోల్పోతున్నారన్నారు. వీరిలో 66 శాతం మంది 18-44 మధ్య వయస్కులేనని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా భారత్ 3 శాతం జీడీపీని కోల్పోతోందన్నారురోడ్డు ప్రమదాలకు రోడ్డు డిజైన్, ఇంజినీరింగ్ ప్రధాన కారణమని తెలిపారు. జాతీయ రహదారులపై బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి రూ.40వేల కోట్లు ఖర్చుతో వాటిని తొలగించామని గడ్కరీ వెల్లడించారు. ఆటోమొబైల్ ఇంజినీరింగ్ రెండో కారణమన్నారు. ప్రస్తుతం ప్రపంచంలో భారత ఆటోమొబైల్ ఇండస్ట్రీ మూడో స్థానంలో ఉందని, రాబోయే ఐదేళ్లలో ఎన్‌ఫోర్స్‌మెంట్ మూడో కారణం కాగా, వాహనదారుల వ్యవహార శైలి నాలుగో కారణమన్నారు. చట్టమంటే ప్రజలకు భయం, గౌరవం ఉండడం లేదని గడ్కరీ ఆందోళన వ్యక్తంచేశారు.

## బీఆర్ఎస్ హయాంలో సీఎం రిలీఫ్ ఫండ్ దుర్వినియోగం..

మొదటి పేజీ తరువాయి

దుర్వినియోం చేశారో తెలుసన్నారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసని సీఎం చెప్పారు. విచారణ జరుగుతోందని అన్ని విషయాలు బయటకు వస్తాయని తెలిపారు. రూ. 2046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశామని పేర్కొన్నారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ. 4500 కోట్లు చెల్లించామని తెలిపారుటీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లట్లేదని సీఎం వెల్లడించారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్ 1 అధికారులకు అప్పగిస్తామన్నారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకువచ్చామని వివరించారు. విదేశాల్లో నిపుణులైన వైద్యుల సేవలను కాంగ్రెస్ ప్రభుత్వంఉపయోగించుకోవాలని ఆలోచిస్తోందన్నారు. గోషామహల్ లో 30 ఎకరాల్లో రూ. 3 వేల కోట్లతో 2 వేల పడకలతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మించుకుంటున్నామని పేర్కొన్నారు. డాక్టర్లపై పని ఒత్తిడి తగ్గించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఆస్పత్రి, సిబ్బంది పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమిస్తామన్నారు.

## ఏఐ' తీర్పుల ప్రస్తావన.. సుప్రీం కోర్టు ఆందోళన

మొదటి పేజీ తరువాయి

రూపొందించినట్లు భావిస్తున్నామని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఓ 'కేసు లా'ను కూడా ప్రస్తావించారని, అయితే.. దాని ప్రతిని అందించలేదని తెలిపింది. దాని గురించి తెలుసుకునేందుకు కోర్టు సిబ్బంది ప్రయత్నించినా.. ఫలితం లేకపోయిందని చెప్పింది. దీంతో విలువైన కోర్టు సమయం వృథా అయ్యిందని పేర్కొంది .'వందేభారత్' భోజనంలో పురుగులు.. రూ.10 లక్షల జరిమానాఈ క్రమంలోనే బాంబే హైకోర్టు వ్యాఖ్యలను తొలగించాలని కోరుతూ కంపెనీ డైరెక్టర్.. సుప్రీం కోర్టు ను ఆశ్రయించారు. "మేం సంబంధిత వ్యాఖ్యలను తొలగిస్తున్నాం. కానీ.. వాస్తవానికి దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని కోర్టుల్లోనూ ఈ సమస్య ఉంది. ప్రతి ఒక్కరూ ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలి" అని సుప్రీం కోర్టు ధర్మాసనం సూచించింది.

## ట్రాన్స్‌జెండర్ల బిల్లుకు రాజ్యసభ ఆమోదం

మొదటి పేజీ తరువాయి

సిపిఎం ఎంపి జాన్ బ్రిట్టాస్ విమర్శించారు. "ఈ బిల్లుతో ముందుకు సాగవద్దంటూ ఇటీవల సుప్రీంకోర్టు నియమించిన కమిటీ కేంద్రానికి తెలియచేసింది. దానికి ఏమైంది? సుప్రీం కమిటీ చేసిన అభ్యర్థననే ప్రభుత్వం ఎందుకు పరిశీలించడం లేదని బ్రిట్టాస్ ప్రశ్నించారు.హక్కులు లాక్కుంటున్నాయి : డిఎంకెఈ బిల్లుకు చేసిన సవరణలు ట్రాన్స్‌జెండర్ల లింగ స్వయం నిర్ణయాధికారాన్ని లాక్కుంటు న్నాయని డిఎంకె ఎంపి తిరుచి శివా వాదించారు. పార్లమెంట్‌కు రాలేని వారి వాణిని తాము వినిపిస్తున్నామని అన్నారు. 2011 లెక్కల ప్రకారం ఐదు లక్షలమంది ట్రాన్స్‌జెండర్లు వుంటే వారిలో కేవలం 32వేల మందికే ప్రస్తుత చట్టం ప్రకారం సర్టిఫికెట్లు, గుర్తింఉ కార్డులు వచ్చాయని తృణమూల్ కాంగ్రెస్ ఎంపి సాకేత్ గోఖలే చెప్పారు. వీరిలో 50శాతం మంది 20ఏళ్ళలోపువారేనని, వారు తమ రోజువారీ జీవితంలో ఎదురయ్యే వివక్షను ఎదుర్కొనలేక ఆత్మహత్యా ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు.ఎన్‌సిటిపి సభ్యుల రాజీనామారాజ్యసభ ట్రాన్స్‌జెండర్ల బిల్లును ఆమోదించిన వెంటనే, ట్రాన్స్‌జెండర్ల జాతీయ మండలి (ఎన్‌సిటిపి)కి చెందిన ఇద్దరు సభ్యులు తమ పదవులకు రాజీనామా చేశారు. 'స్వీయ గుర్తింపు, గౌరవానికి సంబంధించిన మన ప్రాథమిక హక్కులకు ఇదొక వెనుకడుగు' అని బిల్లునుద్దేశించి వారు పేర్కొన్నారు. మండలి సభ్యురాలు, దక్షిణ ప్రాంత ప్రతినిధి అయిన కల్కి సుబ్రమణియం కేంద్ర మంత్రికి తన రాజీనామా అందచేశారు. మౌలికంగా ప్రాముఖ్యత కలిగిన విషయంలో సమిష్టి వాణి గొంతు నొక్కిన చోట తాను కొనసాగలేనని ఆమె చెప్పారు. ఇతరులతో కలిసి త్వరలోనే సుప్రీంలో ప్రజా ప్రయోజ నాల వ్యాజ్యాన్ని దాఖలు చేయనున్నట్లు ఆమె చెప్పారు. మరో సభ్యురాలు, ఈశాన్య ప్రాంత ప్రతినిధి అయిన రితూపర్ణ నియోగ్ మాట్లాడుతూ 'మా కమ్యూనిటీ చెప్పేది వినడానికి తిరస్కరించిన చోట మేం భాగస్వామ్యులం కాలేం." అని వ్యాఖ్యానించారు. ఆమె కూడా తన రాజీనామా అందచేశారు. బిల్లును సభలో ప్రవేశపెట్టేట పుడు తమను సంప్రదించలేదని సభ్యులు చెప్పారు.

## నేడు రాష్ట్రాల సీఎంలతో ప్రధాని భేటీ

మొదటి పేజీ తరువాయి

నేపథ్యంలో స్థానిక స్థిరత్వం సాధించడంపై సమావేశం ఉంటుంది.అయితే, ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలకు సంబంధించి ముఖ్యమంత్రులు ఈ సమావేశానికి దూరంగా ఉంటారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండటమే ఇందుకు కారణం. అయితే, ఆయా రాష్ట్రాల చీఫ్ సెక్రెటరీలతో కేంద్ర క్యాబినెట్ సెక్రటేరియట్లు ప్రత్యేకంగా సమావేశమవుతారు. కేంద్రం తీసుకోబోయే చర్యలను అధికారులకు వివరిస్తారు. దేశంలో తాజా పరిస్థితులపై ఈ సమావేశం తర్వాత ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

### లిటిల్ విల్లే ప్రీ స్కూల్‌లో
## ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

-సీతారాముల వేషధారణలో అలరించిన చిన్నారులు



కూకట్ పల్లి ప్రజాస్వామ్యం మార్చి 26: కూకట్‌పల్లి ఈనాడు కాలనీలోని లిటిల్ విల్లే ప్రీ స్కూల్ లో శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల చిన్నారులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. పాఠశాల విద్యార్థులు శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు మరియు హనుమంతుని వేషధారణలో వచ్చి అందరినీ ముగ్ధులను చేశారు. చిన్నారుల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.విద్యార్థులు రామాయణంలోని ఘట్టాలను ప్రదర్శించడంతో పాటు, భక్తి గీతాలకు అనుగుణంగా నృత్యాలు చేసి సందడి చేశారు.వేడుకల అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు శ్రీరామనవమి ప్రత్యేక పానకం, వడపప్పు ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు మాట్లాడుతూ.. పండుగలు మన జీవనశైలిలో భాగమని, చిన్నతనం నుంచే పిల్లలకు మన పురాణాల గురించి, రాముని ఆదర్శాల గురించి తెలియజేయడమే ఈ వేడుక ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో మరణించిన భాధిత కుటుంబానికి టీడీపీ సభ్యత్వ భీమా అందజేత



భీమునిపట్నం,ప్రజాస్వామ్యం ప్రమాదవసాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించిన టీడీపీ కార్యకర్త కుటుంబానికి టీడీపీ సభ్యత్వ ప్రమాద భీమాను నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గంటా రవితేజ అందచేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న జీవిఎంసీ 4వ వార్డు పరిధి కాపులదిబ్బడి పాలెం నకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త రాగతి రాము రోడ్డు ప్రమాదంలో మరణించగా భీమా మొత్తం రూ. 5 లక్షలను రాము మేనత్త అయిన రాగతి ఎల్మాజి కి వార్డు టీడీపీ నాయకులు సమక్షంలో రవితేజ అందజేశారు. ఈ కార్యక్రమం లో వార్డు టీడీపీ నాయకులు పాసి త్రినాథ్ కుమార్, భీమిలి నియోజకవర్గం ఐటిడిపి అధ్యక్షులు మరుపిళ్ళ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

### దివిస్ ఆధ్వర్యంలో 254 మందికి ఉచితంగా కళ్లద్దాల పంపిణీ




భీమునిపట్నం, ప్రజాస్వామ్యం భీమిలి మండలంలోని చిప్పాడ లేబరేటరీ యాజమాన్యం గురువారం చిప్పాడ లో 254 మందికి ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. జనవరిలో చిప్పాడ సుత్తమ్మ తల్లి ఆలయం వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో విశాఖ నగరానికి చెందిన ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి బృందం నిర్వహించిన పరీక్షల్లో 254 మందికి కళ్లద్దాలు అవసరమని సూచించారు. ఈ మేరకు చిప్పాడ, అన్నవరం, పెదనాగమయ్య పాలెం, మూలకుద్దు, గుడివాడ, తుడెం, చెరుకుపల్లి తదితర గ్రామాలకు చెందిన 254 మందికి రూ.2,03,900/- విలువైన కళ్లద్దాలు ఉచితంగా అందించినట్లు సిఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సరగడ అప్పారావు, సరగడ శ్రీరామ్మూర్తి, శివాజీ, ఈశ్వరరావు, రామసూరి, సి ఎస్ ఆర్ ప్రతినిధులు ఏ. శ్రీనివాస్, కె. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

### 'గ్యాస్ కొరత లేదా.. క్షేత్ర స్థాయికి వచ్చి చూడండి..!!

ప్రభుత్వంపై మండిపడ్డ హరికిరణ్ రెడ్డి



తగరపువలస,ప్రజాస్వామ్యం రాష్ట్ర వ్యాప్తంగా గృహ వినియోగానికి అత్యవసరమైన వంటగ్యాస్ సిలిండర్ల కొరత తీవ్ర ఆందోళనకు దారితీస్తున్న తరుణంలో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేసిన "కొరత లేదు, వదంతులు మాత్రమే" అనే వ్యాఖ్యలు ప్రజల్లో తీవ్ర ప్రతిస్పందనకు కారణమ య్యాయని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి బింగి కిరణ్ రెడ్డి పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులు దిగజారు తున్న ప్పటికీ, అధికార వర్గాల నిర్లక్ష్య ధోరణి ప్రజాస్వామ్య బాధ్యతపై ప్రశ్నార్థక చిహ్నంగా మారిందని విమర్శకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. మంత్రి ప్రస్తావించిన గణాంకాల ప్రకారం, రోజువారీ గ్యాస్ బుకింగ్స్ సంఖ్య 2.4 లక్షల నుండి 5 లక్షలకు పెరిగినట్లు చెబుతున్నారు. అయితే, ఈ విపరీతమైన డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా వ్యవస్థ ఎలా విస్తరించబడిందనే అంశంపై స్పష్టత ఇవ్వకపోవడం గమనార్హమన్నారు. బుకింగ్ చేసిన వినియోగదారులు 15--20 రోజులు గడిచినా సిలిండర్ అందక, గ్యాస్ ఏజెన్సీల వద్ద "స్టాక్ లేదు" అనే ప్రకటనలతో నిరాశ చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకొకవైపు అధికారికంగా అందుబాటులో లేకపోయే సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌లో మాత్రం విస్తృతంగా విక్రయించబడుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయని హరి కిరణ్ రెడ్డి తెలిపారు.

# మ్యుటేషన్స్ తిరస్కరణలు తగ్గాలి

--పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ వేగంగా జరగాలి

రెవిన్యూ అధికారుల సమీక్ష లో స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ ఎస్ . రాం సుందర్ రెడ్డి






- ప్రజాస్వామ్యం /విజయనగరం :

జిల్లాలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీని వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. . పట్టాదారు పాసుపుస్తకాలు, రీసర్వే, 22 ఏ భూములు తదితర రెవెన్యూ అంశాలపై దిశానిర్ధేశం చేశారు. వీటిపై జే.సి సేదు మాధవన్ తో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలోసమీక్షనిర్వహించారుఈసందర్భంగా కలెక్టర్ ఎస్ రామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం, రీసర్వే వేగవంతం చేయాలని తహసీల్దారులను ఆదేశించారు.. ఒక్క తప్పుకూడా లేకుండా పాసుపుస్తకాలను రూపొందించాలని, రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని స్పష్టం చేశారు. అదేవిధంగా మ్యుటేషన్లను వీలైనంత వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అలాగే డిజిటలైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని దీనిలో జిల్లా వెనుకబడి ఉందని దానిని మెరుగుపరచాలని కోరారు.

జిల్లాలో గ్యాస్ కొరత లేదు:

ఈ సందర్భంగా జే.సి సేదు మాధవన్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్ పి జి కొరత లేదని అయినా పత్రికలలో కొరత ఉన్నట్టు విరుద్ధ వార్తలు వస్తున్నాయని వాటిని అబ్జర్వ్ చేయాలని అదే విధంగా ఇళ్లకు సప్లై చేసే సిలిండర్లు ఎంత మాత్రం కొరత లేకుండా,పాఠశాలలు సాంఘిక సంక్షేమ, బీసీ వెల్ఫేర్, వసతి గృహాలు మొదలగు వాటికి కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. వాట్సప్ గవర్నెన్స్ సేవలు పెరగాలని రెవిన్యూ అధికారులకు జేసీ ఆదేశించారు. ఐ.వి.ఆర్.ఎస్, ఇంటర్ డిపార్టుమెంటల్ అంశాల పై జిల్లా అధికారులతో జె సి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ పిటిషన్లు కు సంబంధించి తహశీల్దార్లు వ్యక్తిగతంగా హాజరు కావాలని అన్నారు. రెవెన్యూ క్లినిక్ లో వచ్చిన పిటీషన్లను పెండింగ్లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. 22 ఈ సమావేశం లో డి.ఆర్.ఓ సత్తిబాబు , ఎస్ డి సి ఇ. మురళి , ఆర్ట్.డి.ఓ లు , పాల్గొన్నారు. వర్చువల్ గా తహసిల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, పాల్గొన్నారు.

## మాజీమంత్రి బొత్సను కలిసిన యువ నాయకులు

ప్రజాస్వామ్యం/బొండపల్లి,(గజపతినగరం) :

వైకాపా మాజీ మంత్రి, శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ను మండల యువ నాయకులు గురువారం నాడు ఆయన స్వగృహంలో కలిశారు. కొద్ది రోజుల క్రితం మండలి సమావేశాల సమయంలో మండల ప్రతిపక్ష నేత బొత్స స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. వెంటనే కుటుంబ సభ్యులు ఆయనకు వైద్యం అందించారు.ప్రస్తుతం మాజీ మంత్రి బొత్స విజయనగరంలో ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు మూకల చలంనాయుడు, యువ నాయకులు జగదీష్ ,సతీష్ తదితరులు మాజీ మంత్రి త్సను ఆయన స్వగృహంలో కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారుఈ సందర్భంగా మాజీ మంత్రి బొత్స ప్రస్తుతం



తన ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని పార్టీ నాయకులు కార్యకర్తలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ,పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు.

## ఆర్.టి.సి బస్ స్టేషన్లు ఆహ్లాదకరంగా ఉండాలి



ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 26 : జిల్లాలోని ఆర్.టి.సి బస్ స్టేషన్లు ప్రయాణీకులకు ఆహ్లాదాన్ని ఇచ్చేలా, అన్ని రకాల మౌలిక వసతులతో ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన పార్వతీపురం ఆర్.టి.సి బస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బస్ స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్‌లు, తాగునీటి వసతి, విక్రయ దుకాణాలు, మరుగుదొడ్లు, పారిశుధ్య పనులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ప్రయాణీకులతో మాట్లాడి ఆర్టీసీ ద్వారా అందుతున్న సేవలను, సేవలతో పూర్తిస్థాయిలో సంతృప్తిగా ఉన్నారా అని ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం నిర్వహించే ప్రజా స్పందనలో ప్రయాణీకులు శత శాతం సంతృప్తి చెందేలా సేవలు అందించాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. బస్ స్టేషన్ల ఆవరణలో నీరు నిలిచి ఉండటం గమనించిన ఆయన పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని, ప్రాంగణం ఎప్పుడూ శుభ్రంగా ఉండాలని అన్నారు. చెత్తాచెదారం లేకుండా, ప్రయాణీకులు

### ప్రయాణీకులకు ఎటువంటి అసౌకర్యం కలగరాదు
### స్టేషన్లు, ఆవరణలో పారిశుధ్యానికి పెద్ద పీట
### జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకరరెడ్డి

కూర్చునే చోట ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. వేసవి దృష్ట్యా ప్రయాణీకులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని, మరుగుదొడ్ల నిర్వహణ నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. ఓఆర్ఎస్ పాకెట్స్, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండాలని చెప్పారు. ప్రయాణీకులకు ఇబ్బంది కలగకుండా తగినంత లైటింగ్, ఫ్యాన్లు పనిచేసేలా చూడాలని అన్నారు. ఆర్.టి.సి సిబ్బంది ప్రయాణీకుల పట్లమర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బస్సుల రాకపోకల సమయాల గురించి కచ్చితమైన సమాచారం అందించాలని సూచించారు. ఆర్.టి.సి బస్ స్టేషన్ అనేది ప్రజలకు ఒక దేవాలయం వంటిదని, దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రయాణీకులు ఇక్కడ అలసట తీర్చుకుంటారని అన్నారు. కాబట్టి వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. కాలపరిమితి దాటిన తినుబండారాలు దుకాణాల్లో విక్రయించకుండా చూడాలని, అలాగే అధిక ధరలకు అమ్మే వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ తనిఖీలో సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా ప్రజా రవాణా అధికారి కె.శ్రీనివాస రావు, ఆర్.టి.సి డిపో మేనేజర్ ఎస్.లక్ష్మణరావు, ఇతర రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

ఈవీఎం భద్రతా గిడ్డంగి తనిఖీలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు

ప్రజాస్వామ్యం/పార్వతీపురం, మార్చి 26: ఈవీఎం భద్రతా గిడ్డంగి వద్ద ఉన్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని ఈవీఎం మరియు వీవీప్యాట్ భద్రతా గిడ్డంగిని జిల్లా కలెక్టర్ గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీలో చేశారు. గిడ్డంగి భద్రత మరియు నిర్వహణను పరిశీలించిన ఆయన ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా ఈ తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన సిసి టీవీ నిఘా, పోలీసు భద్రతను సమీక్షించిన ఆయన భద్రతా రిజిస్టర్లను తనిఖీ చేసి, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈవీఎంల నిల్వ సామర్థ్యం, గాలి వెలుతురు సరిగ్గా ఉండేలా చూడటం మరియు తేమ చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గిడ్డంగిలోని అగ్నిమాపక పరికరాల పనితీరు బాగుండాలని అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం గోడౌన్ సీల్స్ సక్రమంగా ఉన్నాయని ధృవీకరించుకున్నారు. అనంతరం స్టాక్




రిజిస్టర్‌లోని వివరాలను ఈవీఎంలు, కంట్రోల్ యూనిట్లు మరియు వీవీప్యాట్ల సంఖ్యతో సరిపోల్చి చూశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, రెవిన్యూ, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు మార్జిన్‌లలో
## రోజువారీ ఆశీలు వసూలు

బహిరంగ వేలం పాటతో జీవిఎంసీకి రూ. 18.40 లక్షలు రాబడి



ప్రజాస్వామ్యం భీమునిపట్నం జోన్లో గల రోడ్డు మార్జిన్ లలోను, మార్కెట్ లలో రోజువారీ ఆశీలు వసూలు కు గురువారం జోనల్ కార్యాలయం లో నిర్వహించిన బహిరంగ వేలం పాటలో జీవిఎంసీ కి రూ.18.40 లక్షలు రాబడి వచ్చింది. 1-4-2026 నుండి 31-3-2027 కాలానికి గాను జీవిఎంసీ 1, 2 వార్డులకు సంబందించిన తగరపువలస, చిట్టివలస రోడ్డు మార్జిన్ లందు రోజువారీ ఆశీలు వసూలుకు గురువారం ఉదయం నిర్వహించిన వేలం పాట లో కాకి ఈశ్వర రెడ్డి రూ. 12.80 లక్షలకు దక్కించుకున్నారు. గత సంవత్సరం తగరపువలస కు రూ. 10.60 లక్షలు కాగా ప్రస్తుతం రూ. 2.20 లక్షలు అధికంగా పాట జరిగింది. మధ్యాహ్నం జీవిఎంసీ 3 వార్డు కు సంబంధించి రోడ్డు మార్జిన్ లు, లాల్ బహదూర్ శాస్త్రి మార్కెట్, కలిగొట్ల సూర్య నారాయణ మార్కెట్ లకు సంబందించిన బహిరంగ వేలం పాట లో మాదాసు రాంబాబు రూ.5.60 లక్షలకు దక్కించు కున్నారు. గత సంవత్సరం భీమిలి రూ. 5.55 లక్షలు కాగా ప్రస్తుతం రూ. 5 వేలు మాత్రమే అధికంగా జరిగింది. వేలం పాటదారులకు జోనల్ కమిషనర్ నియామక పత్రాలు అందచేశారు.

### బాలల సంరక్షణ కేంద్రానికి మణికంఠ బ్రదర్స్ బ్లూటూత్ స్పీకర్ వితరణ



ప్రజాస్వామ్యం తగరపువలస వాస్తవ్యులు శ్రీ మణికంఠ స్వీట్స్ అండ్ బేకరీ అధినేత ఆదిమూలం నాగరాజు అండ్ బ్రదర్స్ సంతోషంతో జి. తాళ్ళవలస లో గల భరోసా లిటిల్ హర్ట్స్ బాలల సంరక్షణ కేంద్రం నకు బ్లూటూత్ స్పీకర్ ఏర్పాటు చేసినందుకు ఆశ్రమం నిర్వాహకులు వెంపాడ శ్రీనివాసరెడ్డి మణికంఠ బ్రదర్స్ కు ధన్యవాదాలు తెలియజేశారు

### భీమిలికి రూ.38.96
## కోట్ల జల్ జీవన్ మెషీన్ నిధులు

భీమనిపట్నం ప్రజాస్వామ్యం భీమిలి, మార్చి 26:బి జల్ జీవన్ మెషీన్ కింద గ్రామీణ మంచినీటి వ్యవస్థను పటిష్టం చేయడం కోసం భీమిలి నియోజకవర్గానికి రూ. 38.96 కోట్లు మంజూరు చేస్తూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో 79 పనులకు ఈ మొత్తాన్ని ఖర్చు చేసేలా స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ ఆదేశాలిచ్చారు. భీమిలి నియోజకవర్గంలో పెండింగ్ పనులకు అధిక నిధులు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీసుకువెళ్లడంతో భారీగా నిధులు విడుదల య్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 3 వేల పనులకు గాను రూ. 1,814 కోట్లు కేటాయించారు.

### ఘనంగా ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకలు




ప్రజాస్వామ్యం,విజయనగరం

రంగస్థలం అత్యంత పవిత్రమైనదని, నాటకాలు సమాజానికి దర్పణం వంటివని ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ పేర్కొన్నారు. ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిత్య హైస్కూల్ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గురజాడ అప్పారావు రాసిన కన్యాశుల్కం నాటకం సమాజంలో సాంఘిక దురాచారాన్ని అరికట్టిందని, నాటకాలు సమాజానికి చుక్కానిగా నిలుస్తాయని అన్నారు. వేదం వేంకటరాయ శాస్త్రి రచించిన బొబ్బిలియుద్ధం, చిలకమర్తి లక్ష్మీ నరసింహం రచించిన గయోపాఖ్యానం, గురజాడ అప్పారావు రాసిన కన్యాశుల్కం, బలిజేపల్లి లక్ష్మీకాంతం రచించిన సత్య హరిశ్చంద్ర, తిరుపతి వెంకట కవులు రచించిన శ్రీకృష్ణ రాయబారం, సి కె వెంకటరామయ్య రచించిన తెనాలి రామకృష్ణ, కాళ్లకూరి నారాయణరావు రచించిన వరవిక్రయం వంటి నాటకాలు ప్రాచుర్యం పొందాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ రంగస్థల నటులు ఈపు విజయ్ కుమార్, ముళ్లపూడి సుభద్రాదేవి, మండా రమేష్, దుర్గాప్రసాద్, కోంద్రు కృష్ణారావు,ఎం.టి.వి లక్ష్మణరావులు వివిధ నాటకాలకు సంబంధించిన పాత్రలను ప్రదర్శించారు. రమేష్ మండా చేసిన దుర్యోధన ఏకపాత్రాభిన యంను విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం కళాకారులను గురుప్రసాద్‌తో కలసి సమైక్య భారతి జాతీయ సమన్వయకర్త కన్నయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, బాలాజీ, శ్రీలక్ష్మి తదితరులు సత్కరించారు.






## తమన్నా'వ్వాన్'పై తాజా అప్‌డేట్.. రిలీజ్ లేట్

ప్రస్తుతం బాలీవుడ్ మార్కెట్‌లో ఫోక్ హర్రర్ సినిమాలకు విపరీతమైన డిమాండ్ ఉంది. రీసెంట్‌గా వచ్చిన 'స్త్రీ 2' వంటి చిత్రాలు రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి రికార్డులు సృష్టించాయి.మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా తన కెరీర్‌ను మళ్లీ గాడిలో పెట్టేందుకు 'వ్వాన్' (ఎఝుఅ) అనే ఇంటెన్స్ ఫోక్ థ్రిల్లర్‌పై భారీ ఆశలు పెట్టుకుంది. సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా నటిస్తున్న ఈ సినిమా మే 15న సమ్మర్ కానుకగా విడుదల కావాల్సి ఉండగా, తాజాగా వాయిదా పడింది. విజువల్ ఎఫెక్ట్స్ పనులు పెండింగ్‌లో ఉండటంతో మేకర్స్ కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. ఈ లేట్ తమన్నాకు ప్లస్ అవుతుందా? బాలీవుడ్ ట్రేడ్ లెక్కలు ఏం చెబుతున్నాయి? ఆ వివరాలు మీకోససమ్మర్ రేస్ నుంచి అవుట్.. ఆగస్టులో ఎంట్రీతమన్నా ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న 'వ్వాన్' సినిమా విడుదల తేదీ మారింది. నిజానికి ఈ చిత్రాన్ని మే 15న రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేశారు. కానీ, పోస్ట్ ప్రొడక్షన్ పనులు, ముఖ్యంగా గ్రాఫిక్స్ పనులు అనుకున్న సమయానికి పూర్తి కాకపోవడంతో సినిమాను వాయిదా వేయక తప్పలేదు. తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం ఆగస్టు 28న విడుదల కానుంది. రక్షాబంధన్ పండుగ వీకెండ్‌ను క్యాష్ చేసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ డేట్‌ను లాక్ చేసినట్లు తెలుస్తోంది. సమ్మర్ మిస్ అయినా, లాంగ్ వీకెండ్ కలెక్షన్లకు బాగా ప్లస్ అవుతుందని చిత్ర యూనిట్ భావిస్తోందితమన్నా ఆశలన్నీ 'వ్వాన్' మీదనేఒకప్పుడు సౌత్, నార్త్ అని తేడా లేకుండా వరుస సినిమాలతో బిజీగా ఉన్న తమన్నాకు ప్రస్తుతం సరైన హిట్ పడి చాలా కాలమైంది. ఇక హీరోయిన్‌గా అవకాశాలు తగ్గుతున్న తరుణంలో వెబ్ సిరీస్‌లు, స్పెషల్ సాంగ్స్‌తో బండి లాగిస్తున్న మిల్కీ బ్యూటీకి ఇప్పుడు ఒక సోలో హిట్ చాలా అవసరం. ఇక గతంలో చేసిన 'ఓదెల 2' ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవడంతో, ఇప్పుడు ఈ అడవి నేపథ్యంలో సాగే ఫోక్ థ్రిల్లర్‌పైనే ఆమె ఫుల్ హోప్స్ పెట్టుకుంది. అనుష్కకు 'అరుంధతి' లాగా, ఈ సినిమా తన ఇమేజ్‌ను మారుస్తుందని ఆమె ఆశిస్తోంది.హారర్ జోనర్‌కు నార్త్‌లో విపరీతమైన క్రేజ్:ప్రస్తుతం బాలీవుడ్ మార్కెట్‌లో ఫోక్ హర్రర్ సినిమాలకు విపరీతమైన డిమాండ్ ఉంది. రీసెంట్‌గా వచ్చిన 'స్త్రీ 2' వంటి చిత్రాలు రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు సాధించి రికార్డులు సృష్టించాయి. 'వ్వాన్' సినిమా కూడా అదే తరహాలో ఇంటెన్స్‌గా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. ఇక సిద్ధార్థ్ మల్హోత్రాకు ఉన్న ఫాలోయింగ్, దానికి తోడు మంచి కంటెంట్ తోడైతే ఈ సినిమా సుమారు రూ. 150 నుంచి 200 కోట్ల రేంజ్‌లో బిజినెస్ చేసే అవకాశం ఉందని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఈ లెక్కలు గనుక నిజమైతే తమన్నా మళ్ళీ టాప్ లీగ్‌లోకి వెళ్లడం ఖాయం.సరికొత్త లుక్‌లో తమన్నా మెరుస్తుందా?బాలాజీ మోషన్ పిక్చర్స్ నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రంలో మనీష్ పాల్, సునీల్ గ్రోవర్, శ్వేత తివారీ వంటి పాపులర్ నటులు కూడా ఉన్నారు. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, తమన్నా ఈ సినిమాలో నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలో కనిపించబోతోంది. ఇక విజువల్ ఎఫెక్ట్స్ కోసం తీసుకుంటున్న ఈ అదనపు సమయం సినిమా క్వాలిటీని పెంచుతుందని మేకర్స్ చెబుతున్నారు. మరి ఆగస్టు 28న థియేటర్లలోకి రాబోతున్న ఈ థ్రిల్లర్ తమన్నా కెరీర్‌ను మళ్ళీ ఏ రేంజ్‌కు తీసుకెళ్తుందో చూడాలి.

### సోషల్ మీడియాలో స్టార్... ఇన్‌స్టాగ్రామ్‌తో

## భారీగా సంపాదిస్తున్న బ్యూటీ

తన గ్లామరస్ ఫోటోలు, ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను చూసేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ పెట్టిన ఈ బ్యూటీ, నెలకు లక్షల్లో సంపాదిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది.మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన 'చిరుత' సినిమాతో ఎంట్రీ ఇచ్చిన నేహా శర్మ, సినిమాల్లో ఆశించిన స్థాయిలో హిట్లు కొట్టలేకపోయినా.. సోషల్ మీడియాలో మాత్రం కాసుల వర్షం కురిపిస్తోంది. తన గ్లామరస్ ఫోటోలు, ఎక్స్‌క్లూజివ్ కంటెంట్‌ను చూసేందుకు ఇన్‌స్టాగ్రామ్‌లో సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ పెట్టిన ఈ బ్యూటీ, నెలకు లక్షల్లో సంపాదిస్తూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. వెండితెరపై అవకాశాలు తగ్గుతున్నా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ఆదాయ మార్గంగా మార్చుకుని నేహా శర్మ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఆ విశేషాలు చూద్దాం..సినిమాల్లో రాని లాభం ఇక్కడ వస్తుంది :నేహా శర్మ కెరీర్ చూస్తే బాలీవుడ్, టాలీవుడ్‌లో కొన్ని సినిమాలు చేసినా ఆమెకు పెద్దగా బ్రేక్ రాలేదు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చిన నేహా, ఓటీటీలో 'ఇల్లీగల్' వంటి వెబ్ సిరీస్‌లు చేసినా అవి కూడా ఆమె రేంజ్‌ను పెంచలేదు. కానీ, సినిమాల సక్సెస్ రేటుతో సంబంధం లేకుండా కేవలం గ్లామర్‌తో నెలకు దాదాపు 7 లక్షల రూపాయలకు పైగా సంపాదిస్తోందంటే ఆమె క్రేజ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. సినిమాల్లో ఫెయిలైనా ఫేమ్ ఉంటే చాలు ఏదో ఒక రకంగా డబ్బు సంపాదించవచ్చని ఆమె నిరూపిస్తోంది.సబ్‌స్క్రిప్షన్ మోడల్‌తో సరికొత్త బిజినెస్:నేహా శర్మ తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఎక్స్‌క్లూజివ్ కంటెంట్ కోసం నెలకు 290 రూపాయల సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ పెట్టింది.అంటే ఎటువంటి షూటింగులు లేకపోయినా, ఇంట్లో కూర్చుని కేవలం ఫోటోలు, వీడియోలు ఉన్న ఒక నటి కూడా సోషల్ మీడియా ద్వారా ఇంత ఆదాయం పొందడం ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారిందిజిమ్ వీడియోలు.. హాట్ ఫోటోషూట్:నేహా శర్మ తన సినిమాల కంటే ఎక్కువగా జిమ్ వర్కౌట్ వీడియోలు, బోల్డ్ ఫోటోషూట్‌ల ద్వారానే లక్షలాది మంది ఫాలోవర్లను సంపాదించుకుంది.



## వరుస ఫ్లాప్స్ తర్వాత కృతిశెట్టికి గోల్డెన్ ఛాన్స్?



టాలీవుడ్‌లో మల్టీస్టారర్ సినిమాలపై బాగా దృష్టి పెరుగుతున్న తరుణంలో, డైరెక్టర్ అనిల్ రావిపూడి మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో ముందుకు వస్తున్నారు. ఈసారి ఆయన దగ్గుబాటి వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్‌లను ఒకే తెరపైకి తీసుకురాబోతుండటం విశేషం. ఎంటర్టైన్మెంట్ కథలతో వరుస సక్సెస్‌లు అందుకున్న అనిల్ రావిపూడి ఈ కాంబినేషన్‌ను ఎలా మలచబోతున్నారనే ఆసక్తి ఇండస్ట్రీ వర్గాల్లో నెలకొంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జోరుగా సాగుతోంది. కథలో ఇద్దరు హీరోలకు సమాన ప్రాధాన్యం ఉంటుందని, ఫ్యామిలీ, కామెడీ, ఎమోషన్స్ మేళవించిన పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపొందనుందని సమాచారం. వెంకటేష్‌కు అనిల్ రావిపూడితో ఇప్పటికే ఉన్న హిట్ ట్రాక్ రికార్డ్ ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలను మరింత పెంచుతోందికళ్యాణ్ రామ్ కు జోడీగా కృతి శెట్టిఇక ఈ సినిమా హీరోయిన్ల విషయంలో కూడా ఇంట్రెస్టింగ్ చర్చలు జరుగుతున్నాయి. మెయిన్ హీరోయిన్‌గా కీర్తి సురేష్ పేరు పరిశీలనలో ఉండగా, మరో కథానాయికగా కృతి శెట్టి ఎంపిక అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కళ్యాణ్ రామ్‌కు జోడీగా కృతి శెట్టి కనిపించే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది. ఉప్పెన సినిమాతో సెన్సేషనల్ ఎంట్రీ ఇచ్చిన కృతి శెట్టి, ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు లాంటి హిట్లలో నటించి మంచి గుర్తింపు సంపాదించిందికోలీవుడ్ వైపు అడుగేసిన కృతిఅయితే ఆ తర్వాత వచ్చిన సినిమాలు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడంతో ఆమె కెరీర్ కొంత మందగించింది. టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గడంతో కోలీవుడ్ వైపు అడుగులు వేసిన కృతి, అక్కడ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది.
ఇప్పటికే కొన్ని తమిళ ప్రాజెక్టులు ఆమె చేతిలో ఉండగా, ఇప్పుడు ఈ మల్టీస్టారర్ చేస్తే ఇది కృతికి టాలీవుడ్ లో మంచి కంబ్యాక్ ప్రాజెక్టు అయ్యే అవకాశముందిఅనిల్ రావిపూడి దర్శకత్వం వహించిన సినిమాల్లో ఇప్పటివ రకు ఫ్లాపులు లేవు. ఆయన తీసిన ప్రతి సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టడంతో పాటు ప్రేక్షకులను అలరించింది. ఈ నేపథ్యంలో ఆయన దర్శకత్వంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్ కృతికి కంబ్యాక్ అవకాశాన్ని అందించవచ్చనే

## బ్రహ్మ రాక్షసుడి బలి.. 'రాకస' ట్రైలర్ ఎలా ఉందంటే..




ముఖ్యంగా ట్రైలర్ చివర్లో వచ్చే కొన్ని షాట్స్ సినిమాలోని సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ ఎలా ఉండబోతున్నాయో హింట్ ఇచ్చాయి.టాలీవుడ్‌లో ఇటీవల హారర్, ఫాంటసీ సినిమాలకు మంచి ఆదరణ దక్కుతోంది. ఈ నేపథ్యంలోనే సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'రాకస' సినిమాపై ప్రేక్షకుల్లో ఆసక్తి మొదలైంది. లేటెస్ట్ గా విడుదలైన ఈ చిత్ర ట్రైలర్ ఒక కొత్త తరహా ఫోక్ లోర్ ప్రపంచాన్ని పరిచయం చేస్తోంది. భయం, నమ్మకం, ఆచారాల చుట్టూ తిరిగే ఈ కథలో విజువల్స్ పక్కాగా కుదిరాయి. ఊరి జనాన్ని భయపెట్టే ఒక బ్రహ్మ రాక్షసుడు, అతనికి ఇచ్చే బలి చుట్టూ ఉన్న రహస్యాలను వెతుకుతూ వెళ్ళే కుర్రాడిగా సంగీత్ శోభన్ నటన ఆకట్టుకునేలా ఉంది"కోటలో ఉన్నది.. ఊరు బలి పంపుతున్నది.. సామాన్యుడికి కాదు, భీకర బ్రహ్మ రాక్షసుడికి" అనే డైలాగ్ ఈ సినిమా కథపై ఒక క్లారిటీ ఇచ్చేసింది. ఒక మూసి ఉన్న కోట, అక్కడ జరిగే నిగూఢ ఆచారాలు, ఆ ఊరి మనుషుల మరణాలు సినిమాను ఒక సస్పెన్స్ థ్రిల్లర్‌గా మలిచాయి. బ్రహ్మాజీ వంటి సీనియర్ నటుల కామెడీ టైమింగ్ కూడా ఇందులో సహజంగా ఇమిడిపోయిందిసీరియస్ కథాంశంలో అక్కడక్కడా హాస్యం ఉండటం వల్ల ఆడియన్స్‌కు బోర్ కొట్టకుండా ఉండే అవకాశం ఉంది. టెక్నికల్ గా చూస్తే ఈ సినిమా మేకింగ్ వాల్యూస్ బాగున్నాయి. టార్చ్ లైట్ వెలుతురులో తీసిన సీన్లు, అడవి లోపల కోట సెట్టింగ్స్ ఒక రకమైన అట్మాస్ఫియర్ ను క్రియేట్ చేశాయి. అనూదీప్ దేవ్ అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ట్రైలర్ స్థాయిని పెంచిందిముఖ్యంగా ట్రైలర్ చివర్లో వచ్చే కొన్ని షాట్స్ సినిమాలోని సూపర్ నేచురల్ ఎలిమెంట్స్ ఎలా ఉండబోతున్నాయో హింట్ ఇచ్చాయి. దర్శకురాలు మానస శర్మ తన డెబ్యూ ఫిల్మ్ తోనే ఒక ప్రయోగాత్మక సబ్జెక్టును ఎంచుకోవడం సాహసమనే చెప్పాలి.ఈ సినిమాకు సంబంధించిన డిజిటల్ వ్యూస్ కూడా భారీగానే వస్తున్నాయి. టీజర్ ఇప్పటికే 3 మిలియన్ల మార్కును దాటడం, సాంగ్స్ కి మంచి రెస్పాన్స్ రావడం వల్ల బాక్సాఫీస్ దగ్గర ఈ చిత్రానికి ఓపెనింగ్స్ బాగుంటాయని ట్రేడ్ వర్గాల అంచనా.నిహారిక కొణిదెల తన 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్ పై ఈ సినిమాను నిర్మిస్తూ ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ హంగులతో సిద్ధం చేశారు. ఏప్రిల్ 2న ఓవర్సీస్ లో ప్రీమియర్ షోలతో మొదలయ్యే ఈ సినిమా, ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఒక వైపు పెద్ద సినిమాల హడావిడి ఉన్నా, ఇలాంటి కొత్త కాన్సెప్ట్ తో వచ్చే సినిమాలకు యూత్ లో క్రేజ్ ఉంటుంది. 'రాకస' చిత్రంలో కూడా కంటెంట్ కనిపిస్తోంది. నయన్ సారిక హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను వంటి నటులు ఉన్నారు. మరి ఈ బ్రహ్మ రాక్షసుడి మిస్టరీని వీర ఎలా ఛేదించాడనేది వెండితెరపైనే చూడాలి.

## ప్రియాంక చోప్రా చెప్పిన 5 పేరెంటింగ్ సూత్రాలు!

గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా– నిక్ జోనాస్ జోడీ నిజ జీవితంలోనూ తమదైన ముద్ర వేస్తున్నారు. కుమార్తె మాల్తీ మేరీ పుట్టిన తర్వాత ఒక తల్లిగా ఆమె అనుసరిస్తున్న పద్ధతులు నేటి ఆధునిక తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా– నిక్ జోనాస్ జోడీ నిజ జీవితంలోనూ తమదైన ముద్ర వేస్తున్నారు. కుమార్తె మాల్తీ మేరీ పుట్టిన తర్వాత ఒక తల్లిగా ఆమె అనుసరిస్తున్న పద్ధతులు నేటి ఆధునిక తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ప్రియాంక పంచుకున్న ఐదు పేరెంటింగ్ సూత్రాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పిల్లల పెంపకంలో క్రమశిక్షణతో పాటు ప్రేమ, గౌరవం ఎంత ముఖ్యమో ఆమె తన మాటల ద్వారా వివరించారు. పిల్లలను స్వతంత్రంగా పెంచడం. చిన్నప్పటి నుంచే వారు తమ సొంత నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిం చాలన్నారు.ఆత్మవిశ్వాసం అనేది కేవలం పొగడ్తల ద్వారా రాదన్నారు. వారు చేసే పనుల్లో వారికి స్వేచ్ఛని చ్చినప్పుడే అది పెరుగుతుందని ప్రియాంక నమ్ముతారు.



EDITED PRINTED, PUBLISHED AND OWNED BY M. SIVAKUMAR, PRAJA SWAMYAM TELUGU DAILY, PLOT NO 138 PAVANI NAGAR, CANTONMENT, VIZIANAGARAM-535003. (AP) PRINTED AT JAYAM GRAPHICS, OFF-SET-PRINTERS, PLOT NO. 138, PAVANI NAGAR, CANTONMENT. VIZIANAGARAM 535003, (AP) Cell 97032 07611, E-mail pldnewsvzm@gmail.com. RNI No. APTEL/2008/24928 Poster Regd. No. VZM/22/2020-2022